

జ్ఞాన యోగం
విచారణ
మనుషులెందుకు నాస్తికులవుతారు?


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

నన్ను "నేను" చేరుకోవటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంథాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంథాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి. మహానుభావులైన సాధకులు, జిజ్ఞాసువులు జ్ఞాన ప్రచారార్థం తాము సేకరించిన విలువైన గ్రంథాలను **ఆర్కైవ్** వెబ్ సైట్ ద్వారా eBOOK(PDF) రూపంలో అందిస్తున్నారు. వారు చేస్తున్న జ్ఞాన యజ్ఞానికి సాయి రామ్ కూడా తమవంతుగా సహాయం చేసే కార్యక్రమంలో భాగంగా వారి గ్రంథాలను సాయి రామ్ ద్వారా కూడా అందచేస్తున్నాము, ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం చేసిన ఆర్కైవ్ సైట్(https://archive.org), గూగుల్ సైట్(https://www.google.co.in),మైక్రోసాఫ్ట్ సైట్ (www.microsoft.com) వారికి కూడా మేము ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంథాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంథాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) **ఆర్కైవ్** వారి వెబ్ సైట్: https://archive.org/
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సాయి రామ్ సేవక బృందాన్ని

సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంధ వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.


గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో సాధకులు,జిజ్ఞాసువులు **ఆర్కైవ్** వెబ్ సైట్ ద్వారా అందించటం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు వారికి గలవు.వారిని సంప్రదించగలరు.

SaiRealAttitudeManagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయి నాథ పాద సమర్పణమస్తు*

ఆర్కైవ్ వారి వెబ్ సైట్:

https://archive.org/



అతి విశిష్టం ఈ దానం!

“దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం” అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన ‘ఇచ్ఛ’ (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. “నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది” అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

మనుషులెందుకు నాస్తికులవుతారు?

ఆనందస్వరూపులకు నమస్కారములు.

ఆధునిక ప్రపంచం ఎదుర్కుంటున్న సమస్యల్లో ఉగ్రవాదం కంటే నాస్తికత్వం అతిపెద్దసమస్య. ఇది కేవలం భారతదేశానికీ, హిందూమతానికి పరిమితమైనది కాదు. అన్ని దేశాలూ, అన్ని మతాలూ నాస్తికుల నుంచి ముప్పు నెదుర్కుంటున్నాయి. అయితే ఇదివఱకు నేననేకసార్లు చెప్పినట్లు నాస్తికత్వంలో కూడా చాలా రకాలున్నాయి. అందుచేత నిజమైన నాస్తికుల్ని గుర్తుపట్టడంలో మనం అప్పుడప్పుడు విఫలమవుతాం. అసలు మనుషులెందుకు నాస్తికులవుతారో చర్చిస్తే ఆ బెడదని ఎలా నివారించాలో, ఎక్కణ్ణుంచి ఆస్తికతా ప్రచార కార్యక్రమాన్ని మొదలుపెట్టాలో మనక్కాస్త స్పష్టత ఏర్పడే అవకాశం ఉంటుంది.

సాధారణంగా నాస్తికుల జాతకాల్లో శుభగ్రహాలూ, శుభస్థానాలూ భారీయెత్తున పాడై ఉండడం కనిపిస్తుంది. ముఖ్యంగా గురుడూ, చంద్రుడూ బాలేక పోవడం మామూలు. గురుచండాలయోగం (గురుడూ, రాహువూ ఒకే రాశిలో ఉండడం) వల్ల కూడా నాస్తికులవుతారని పెద్దలు చెప్పారు కానీ అది ఇతరేతర జాతకబలాల మీద కూడా ఆధారపడి ఉంటుందని నా అభిప్రాయం. ఎందుకంటే ఈ గ్రహయుతి ఉన్న జాతకాలవాళ్ళందఱూ పూర్తిస్థాయి నాస్తికులైనట్లుగా అనుభవంలో గోచరించడంలేదు. కాకపోతే కొంత ఆచారహీనత, శుచీశుభ్రాల దగ్గఱ రాజీపడ్డం, పెద్దల్ని ఎదిఱించడం లాంటివి కనిపిస్తు న్నాయి. గురుచండాలయోగం స్త్రీలలోను, పురుషుల్లోను ఒకే విధంగా కాక కొద్దిపాటి తేడాతో పనిచేయడం కూడా ఉన్నది. ఇది కాకతాత్కాలిక నాస్తికత్వం అనే స్థితి ఒకటుంది. అంటే, మనకి కర్మఫలం అనుభవించే రాత బలంగా రాసున్నప్పుడు దానికి పరిహారాలేమీ చేసుకోకుండా అడ్డుపడడం కోసం గ్రహాలు తమ దశాభుక్తుల్లో మనిషిలో అవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి. ఆ దశాభుక్తులు గడిచిపోగానే మనిషి మళ్ళీ ఆస్తికమార్గం లోనికి వస్తాడు. మనమిప్పుడు మాట్లాడుకుంటున్నది దీని గుఱించి కాదు.

నాస్తికులు ఈ రోజే హఠాత్తుగా నాస్తికులుగా మారలేదని గమనించడం అవసరం. వారిలో అత్యధికశాతం మంది గతజన్మల్లో కూడా నాస్తికులే అయ్యుంటారు. అయినా వారికి మళ్ళీ మానవజన్మెత్తే అవకాశం రావడం వారి బ్యాంకు ఖాతాలో డబ్బు (పుణ్యం) ఇంకా మిగిలుండడం వల్లనే తప్ప వారి నాస్తికత్వాన్ని భగవంతుడు క్షమించాడని గానీ, వారి ధోరణి సరైనదని గానీ

తాత్పర్యం కాదు. నాస్తికులు కూడా అనుకోకుండా కొన్ని పుణ్యాలు (పరోపకారాలూ, ప్రజాసేవ లాంటివి) చేస్తారు. కనుక వారిక్కూడా వాటి ఫలం లభించకపోదు. కొన్నిసార్లు భగవంతుడే నాస్తికుల భవిష్యద్గతి పట్ల ఆందోళన చెంది వారి మెడలు వంచి బలవంతంగా పుణ్యకార్యాలు చేయిస్తాడు. ఒక చిన్న ఉదాహరణ : మన రాష్ట్రంలోని నాస్తికులంతా ఆరాధించే తెలుగు రచయిత కీ.శే. కొడవటిగంటి కుటుంబరావు. ఆయన జీవితమంతా దేవుణ్ణి, మతాన్ని దుమ్మెత్తిపోయడంలోనే గడిచిపోయింది. ఆయన ఆర్థిక బాధల్లో ఉన్నప్పుడు చందమామ పిల్లల మాసపత్రికవారు ఆయన్ని సంప్రదించి రామాయణం మీద పిల్లలకోసం ఒక ధారావాహిక (serial) వ్రాయమని కోరారు. తన సిద్ధాంతాలకి వ్యతిరేకమైనప్పటికీ పరిస్థితులు బాలేక కుటుంబరావు ఒడం బడక తప్పింది కాదు. 'వీరహనుమాన్' పేరుతో కొన్నిసంవత్సరాల పాటు ఆయన రామాయణం ఎపిసోడ్స్ వ్రాశాడు. అదెంత పుణ్యకార్యమో నేను వేటే మనవి చెయ్యనక్కఱలేదు. అందఱికీ లభించే అవకాశం కూడా కాదు. కుటుంబరావు దైవ దూషణ పట్ల, అందువల్ల అతనికి ప్రాప్తించబోయే దుర్గతి పట్ల భగవంతుడెంత వ్యథ చెంది ఉంటాడో, అతని పూర్వీకుల పుణ్యాల్ని దృష్టిలో ఉంచుకొని చందమామ రూపంలో అతనికొక అవకాశాన్ని ఇవ్వాలని ఎలా నిర్ణయించుకొని ఉంటాడో మనం ఊహించ వచ్చు.

కొంతమంది తమ జీవితంలోని తొలి దశాబ్దాల్లో ఆస్తికులై ఉండి మలి దశాబ్దాల్లో నాస్తికులుగా పరిణమించడాన్ని గమనిస్తాం. ఇలాంటివారు నాస్తికత్వ ప్రచారం కోసం తఱచుగా చెప్పే చార్వాక పురాణం ఇలా మొదలవుతుంది. "నేనూ మీలాగే దేవుణ్ణి, దెయ్యాన్నీ ఆచారాల్నీ, శాస్త్రాల్నీ గుడ్డిగా నమ్మినవాణ్ణే. గుళ్ళచుట్టూ గోపురాల చుట్టూ తిరిగినవాణ్ణే. ఆలోచించాక/ ఫలానా పుస్తకం చదివాక నాలో అంతర్మథనం మొదలయింది." అంటూ ఒక అలుపెఱుగని సత్యాన్వేషకుడి పోజు, అపర బుద్ధభగవానుడి పోజు ఇస్తారు. ఇక్కడ గమనించాల్సింది, పూర్వజన్మవాసనలు అలాంటివారి ప్రజ్ఞనిఆక్రమించుకోవడానికి చిన్నప్పట్నుంచి వారి అధోచైతన్యంలో ఎలా కాచుక్కూర్చున్నాయి? అనేది. ప్రతి వాసనా క్రియాశీలం కావడానికి జీవితంలో కొంత సమయం తీసుకుంటుంది. బలీయమైన కామవాంఛా వాసనలతో జన్మించిన వ్యక్తిలో బాల్యంలోనే ఆ లక్షణాలు గోచరించవు. అప్పుడు అతను అందఱు పిల్లల్లాగానే ఉంటాడు. యౌవనం వచ్చాకనే ఆ లక్షణాలు గోచరిస్తాయి. నాస్తిక వాసనలైనా అంతే. తమ సమయం వచ్చాక అవి మనిషిని సంపూర్ణంగా ఆక్రమించుకుంటాయి. అంతకుముందు అతడు ఆధ్యాత్మికతలో పాల్గొంటున్నప్పటికీ అది ఒక అంటీముట్టని వ్యవహారమే తప్ప అతనేదో భక్తతుకారామ్ స్థాయి నుంచి నేరుగా గోరా, లవణం స్థాయికొచ్చేశాడనీ, ప్రతి ఆస్తికుడూ అలా అవుతాడనీ భావించరాదు. కానీ అందఱూ అలా అవ్వాలని నాస్తికులు కోరుకుంటారు. అందుకే వారు ఆ చార్వాక పురాణాల్ని వినిపించడం.

నాస్తిక వాసనలు ఎలా మొదలవుతాయో గ్రహిస్తే వాటికి మన జీవితంలో స్థానం లేకుండా చేసుకోవడం ఎలాగో అర్థం అవుతుంది. నాస్తికత్వ మూలాలు మన పచ్చిస్వార్థంలోను, మన అహంకారంలోను, అవగాహనారాహిత్యంలోను ఉన్నాయి. ఉదాహరణకి ఒకడు తన భార్యని అమితంగా ఆటో ప్రాణంలా ప్రేమిస్తూ ఉండవచ్చు. ఆమెకి ప్రాణాపాయకరమైన అనారోగ్యం చేస్తే అతను హోరాహోరీ పూజలూ, మ్రొక్కులూ, పుణ్యక్షేత్ర సందర్శనాలూ చేసి తన భార్యని బతికించమని దేవుడి కాళ్ళవేళ్ళా పడి వేడుకొని ఉండవచ్చు. కానీ ఆమె జాతకరీత్యా, అంతకంటే ముఖ్యంగా, ఆమె కర్మఫలం రీత్యా ఆమె చనిపోక

తప్పని పరిస్థితి ఉండొచ్చు. ఆమెని స్వస్థురాల్ని చెయ్యడం ఆమెకే మంచిది కాదు గనుక అందుకు భగవంతుడు అంగీకరించక పోవచ్చు. తత్ఫలితంగా ఆమె చనిపోయి ఉండొచ్చు. ఎంత వేడుకున్నా తన ప్రార్థనలూ, పూజలూ ఫలించలేదు కనుక ఆ వ్యక్తి దేవుడి మీద కక్ష పూనాడు. కానీ దేవుడితో పోలిస్తే మానవుడు పరమ అల్పుడు. ఆయన మీద కక్ష తీర్చుకునే మార్గమే లేదతనికి. అందుకని ఈ రూట్‌లో వస్తాడు, "దేవుడూ లేడు, దెయ్యమూ లేదు, ఈ శాస్త్రాలన్నీ బొంకులు, పురాణాలన్నీ బూతులు, పూజారులు దొంగలు, మతస్థాపకులు మోసగాళ్ళు, మతమంతా బతుకుతెఱువు కోసం కనిపెట్టిన మహా ఇండస్ట్రీ" అంటూ బజారుకెక్కుతాడు. దేవుడివిగ్రహాల్నీ, పటాల్నీ ఇంట్లోంచి చెత్తకుప్ప మీదికి విసిరేస్తాడు. (ఇలాంటి సంఘటన ఒకటి మా పొఱుగున జఱిగింది) తరువాత కొంతకాలానికి అతను కూడా చనిపోయి వేఱేచోట జన్మిస్తాడు. అప్పుడు మొదలవుతుంది అసలు కథ. అంతకుముందు లేని నాస్తిక వాసనలు మనిషిలో అంకురించడానికి దోహదించే జీవిత ఘటనల్లో ఇది ఒకానొకటి మాత్రమే. ఇక్కడ వరసలు మారతాయేమో గానీ కథ ఫార్మాట్ ఇలాగే ఉంటుంది. కాకపోతే భార్య స్థానంలో కొడుకు పోవచ్చు, కూతురు పోవచ్చు, భర్త పోవచ్చు, స్నేహితుడు పోవచ్చు.

ఆ భార్య తనకెవరు, తానామెని పెళ్ళి చేసుకోకముందు ? అప్పుడామె ఒకటి కూతురు మాత్రమే. ఆమె వారికి కూతురుగా పుట్టక ముందు అమె వారికి ఏమవుతుంది ? ఏమీ కాదు. ఆమెకా జన్మ ఎవడైతే ఇచ్చాడో ఆమె శాశ్వతంగా ఆయన ఆస్తి. ఆమే కాదు, మీరూ, నేను అందఱమూ ఆయన ఆస్తులమే. "నా కష్టార్జితం, నా డబ్బు, నేను కట్టించిన యిల్లు" అని గంతు లేస్తారే అల్పమానవులు. ఎవఱికైనా ఏదైనా అఱువిస్తే అణాపైసలతో సహా వసూలు చేసుకునేదాకా నిద్రపోరే ! తిరిగివ్వకపోతే రక్తం కళ్ళజూస్తారే ! మఱి తానిచ్చిన ప్రాణాన్ని వెనక్కి తీసుకునే హక్కాయనకి లేదా ? తన హక్కుని తానుపయోగించు కున్నందుకు మనం ఆయన మీద కక్ష గట్టేదేంటి ? ప్రపంచంలో అందఱమూ పోవాల్సినవాళ్ళమే, కొంచెం ముందో వెనకో ! వెనక పోయేవాళ్ళంతా ముందుపోయేవాళ్ళ గుఱించి దేవుడి మీద కక్ష గడుతూనే ఉండాలా ?

మనుషులు కాస్త ఆగి ఇలా నిదానంగా ఆలోచిస్తే నాస్తికత్వం అనే ఈ జన్మజన్మల ఊబి తమని లాక్కుని కబళించకుండా తమని తాము కాపాడుకోవచ్చు.

భగవంతుడికి మనకంటే ఓర్పు కొన్నికోట్ల రెట్లు ఎక్కువ అనేది నిజమే గానీ అంతమాత్రాన మనం ఆయన్ని అవమానిస్తే ఆయన సహిస్తాడనుకోవడం అమాయకత్వం మాత్రమే. స్వతః పాపాలు అనే పాపశ్రేణి ఒకటుంది. అంటే అవి చేస్తే ఎవరూ శపించకుండానే వాటి ఫలితాన్ని అనుభవించాల్సి వస్తుంది. అలాగే దైవదూషణ/ దైవాభిభవం స్వతః పాపం కావడం చేత ఆయన మన పట్ల అపకారాన్ని సంకల్పించక పోయినా మనం తగువిధంగా అనుభవించాల్సి వస్తుంది. సృష్టి యావత్తు మన మీద తిరగబడుతుంది. స్వర్గతుల్యమైన సృష్టి ఒక్కపెట్టున మన పాలిట నరకంగా మారిపోతుంది. ఇలాంటి దూషణ జఱిగిన సందర్భాల్లో ఆయన తన వంతుగా చేసేదేమంటే కొంతసేపు ఆ దూషకుల నుంచి ముఖం తిప్పుకోవడం. ఇక్కడ 'కొంత సేపు' అనే మాటకర్థం కొన్నివేల సంవత్సరాలని ! ఆ తరువాతి జన్మల్లో వారు ఎన్ని కష్టాలు పడినా ఆయన వారిని ఆదుకోవ

డానికి రాడు, తన తరఫున ఎవరినీ పంపడు కూడా ! "చాలామంది దేవుళ్ళకి మొక్కుకున్నాం, ఏమీ జరగలేదు" అని చెబు తారు కొంతమంది. ఎంత అడిగినా దేవుడు వినిపించుకోక పోవడానికి కారణం ఇలాంటి పూర్వజన్మదోషాలే.

పక్షాంతరంలో కొంతమంది ప్రతిచిన్న నలతకీ OTC మందులు మింగినట్లు ప్రతిచిన్న ఇబ్బందికీ దేవుడికి ఎడాపెడా మొక్కులు మొక్కేస్తూంటారు. అవసరం తీరాక ఆ మొక్కుల్ని చెల్లించడం గురించి మర్చిపోతారు. అందువల్ల మరుజన్మలో వారు ఎన్ని మొక్కులు మొక్కినా భగవంతుడు ఆలకించడు, పట్టించుకోడు. పైపెచ్చు అలాంటివాళ్ళు చాలా తరచుగా ధననష్టాలకి లో నవ్వడం, "ఆ లాభం ఈ గూబలోకి సరి" అన్నట్లు ఎప్పుడు సంపాదించినది అప్పుడే ఖర్చయిపోతూండడం, ఏమీ మిగలక పోవడం, వెరసి అతిసామాన్యమైన జీవితం సంప్రాప్తమవుతాయి. ఇలాంటివారు ఈ జన్మలో దేవుణ్ణి ఎంత నమ్మినా వారికి ఏ మంచీ జరక్కపోవడం వల్ల ఇరుగుపొరుగులూ, బంధుమిత్రులూ వారి మీద ఎకసక్కెంగా వ్యాఖ్యానించడం కూడా ఉంది. "ఏంటో ! ఎప్పుడూ దేవుడూ, దెయ్యం, గుళ్ళూ, గోపురాలూ అని తిరుగుతూంటారు. అయినా వీసమెత్తు వెనకేసింది లేదు" అని ! ఆ వ్యాఖ్యలకి లోనైనవారికి క్రమంగా దేవుడి మీద అపనమ్మకం మొదలవుతుంది. అలా నాస్తికులయ్యేవాళ్ళు మరి కొంతమంది. సాధారణంగా మనలోని దోషాలే దేవుడి దోషాలుగా, గురువు దోషాలుగా కనిపిస్తాయి. అవి సాక్షాత్తు మన దోషాలేనని, దానికి వారు బాధ్యులు కారనీ, మనం మారితే మన పట్ల వారి వైఖరి మారుతుందనీ గమనించడమే ఆధ్యాత్మికతకి తొలిమెట్టు.

దేవుడిది దివ్యాహంకారం. ఆయన ఎంత దయామయుడో ఆధ్యాత్మిక క్రమశిక్షణ దగ్గర అంత రాజీలేనివాడు కూడాను. "నియన్తా (dictator) నియమో యమః, దండో దమయితా దమః " అని వర్ణిస్తున్నాయి విష్ణుసహస్రనామాలు ఆయన్ని ! కనుక ఆయనతో, లేదా, ఆయన గురించి యథేచ్ఛగా మాట్లాడ్డం క్షేమదాయకం కాదు. అది ఆత్మకి పతనహేతువు. ఒకసారి ఒకరి వల్ల తాను విమర్శకి లోనైన తరువాత ఆయన వారిని వారి కర్మకి వదిలివేయడమే జరుగుతుంది. "దైవదూషణ నర కానికి త్రోవ" అని మతగ్రంథాల్లో చెప్పబడింది. అయితే ఇక్కడ నరకమంటే ఖచ్చితంగా రౌరవ, కుంభీపాక, అసిపత్రాది నరకా లని కాదు. భూలోకంలోని మానవేతర (non-human) జన్మలన్నీ నరకం కిందనే జమ. చలేస్తే మానవులు కంబళ్ళు కప్పు కుంటారు. తిర్యక్కులు ఏం చేస్తాయి ? వాటికి ఏ రక్షణా లేదు. జీవితాలకి ఏ భరోసా లేదు. ఏది కావాలన్నా, ఎంత బాధగా ఉన్నా నోరు తెరిచి చెప్పలేవు. అలా ఉంటాయి నరకాలంటే ! అవి దేవుడి చేత వదిలిపెట్టబడిన జన్మలు. పురాకృత దోషాలు తీవ్ర తరమై సంప్రాప్తించే జన్మలు. "మానవుడంటే ఉన్నతి పొందిన జంతువు" అంటుంది పాశ్చాత్య విజ్ఞానం. "అలా కాదు, జంతు వంటే పతనం చెందిన మానవుడు" అంటుంది హిందూధర్మం. నాస్తికత్వం ఇలాంటి పతనాల్లో అగ్రగణ్యమైనది.

మనుషులు నాస్తికులు కావడానికి ఇంకొన్ని కారణాలు కూడా ఉంటాయి. "మనిషి తెలిసీ ఎందుకు పాపం చేస్తాడు స్వామీ ?" అని కర్మయోగంలో అర్జునుడు భగవంతుణ్ణి అడిగినప్పుడు ఆయన చెప్పినది : "కామ ఏష క్రోధ ఏష రజోగుణ సముద్భవ:" అన్నారు. ఎన్ని తెలిసినా కామక్రోధాలకి లోనయితే మనిషి పాపం చేస్తాడని ఆయన చెప్పారు. ఇక్కడ రజోగుణం (dominating nature) అనే మాట వాడారు, జాగ్రత్తగా గమనించండి. రజోగుణం - అధికార బలారాధన, బలప్రదర్శన, సంపదల

పట్ల ఆసక్తి, తాను గొప్పవాణ్ణనే అభిమానం, తనకన్నీ తెలుసుననే అహంకారం, తన గురించి అందరూ గొప్పగా అనుకోవాలనే/ చెప్పుకోవాలనే దాంభిక ప్రవృత్తి మొదలైనవాటికి కారణం. ఈ లక్షణాలున్నవారు సహజంగా ఉగ్ర, పరుష స్వభావులై ఉంటారు. శాస్త్రాల్లో చెప్పబడని ఇంకో ప్రభేదానికి చెందిన రాజసిక (రజోగుణ) మనుషులు వీరిలోనే ఉంటారు. వారు ప్రచ్ఛన్న ఉగ్రులు (hidden aggressive). వాళ్ళెందుకు ప్రచ్ఛన్నులు ? అంటే - వాళ్ళు పైకి నవ్వుతూ కనిపిస్తారు. హుషారుగా చలాకీగా దర్శనమిస్తారు. ఎప్పుడూ సరదాగా జోక్స్ వేస్తూంటారు. చమత్కారంగా మాట్లాడతారు. ఆగండి, ఒక్క నిమిషం. ఇదంతా ఇతరుల పట్ల హీనభావంతోనే సుమా ! వారు వేసే జోక్స్ అన్నీ ఇతరుల హృదయాల్ని నొప్పించడానికీ, అవమానించడానికీ ఉద్దేశించినవే. తాము చాలా తెలివైనవాళ్ళమనీ, సృజనాత్మకులమనీ ఇంప్రెషన్ కలిగించడం కోసం చేసే పని అది. ఈ మధ్య పాశ్చాత్య మనశ్శాస్త్ర పరిశోధకులు కూడా ఈ జోకర్ల మనస్తత్త్వాన్ని శోధించి ఇది dominating nature లో ఒక భాగమని తేల్చడం గమనార్హం. చెప్పొచ్చేదేంటంటే, ఇలా ప్రతిదాన్నీ ఎగతాళి చేసేవారిలో భావి నాస్తికులు దాగి ఉన్నారని గ్రహించాలి. ప్రతి నాస్తికుడిలోను, లేదా ప్రతి అల్పవిశ్వాసిలోను ఈ తత్త్వాన్ని స్పష్టంగా గమనించవచ్చు. అతను కేవలం దేవుడు, మతం లాంటి మత/ ధార్మిక/ పారలౌకిక విషయాలనే కాక ప్రపంచంలో ప్రతి మనిషినీ, ప్రతి విషయాన్నీ ఎగతాళి చేసే దుర్లక్షణం గలవాడనీ, అతను వాడే పదజాలం ఎంత ఆడంబరంగా ఉన్నప్పటికీ అతనికి విషయాల పట్ల గంభీర వైఖరి (serious attitude) లేదని అర్థమౌతుంది. కనుక ఆధ్యాత్మిక మార్గం కావాలనుకున్నవారు ఈ హాస్యగాడి మనస్తత్త్వాన్ని సుదూరంగా వివర్జించాలి. ఈ మనస్తత్త్వం ఉన్నవాళ్ళని కూడా వివర్జించాలి. ఇప్పటికే ఆధ్యాత్మికతలో చాలా ముందుకెళ్ళినవారికి మాత్రం ఈ నియమం వర్తించదు.

నాస్తికత్వ అభివృద్ధిలో హాస్యగాడితనమంత పెద్ద పాత్ర పోషించేది అధర్మ శృంగారం. లోకంలో కొంతమంది మనుషులుంటారు. వారికి సాధారణ దాంపత్య సంబంధంలో మజా ఉండదు. దాని కంటే వేఱైన అసాధారణ కామవాంఛలతో వేగిపోతూంటారు వారు. ఒక నీతీ, నియమం లేకుండా, వివాహిత, అవివాహిత అని చూడకుండా, వావీ వరసా పట్టించుకోకుండా, మొత్తమ్మీద ఆడజీవి అయితే చాలు, దొరికినదాన్ని దొరికినట్లు వలలో వేసుకొని ఎడాపెడా అనుభవించడమే జీవితగమ్యంగా, నీచమైన కామకక్కుర్తితో బ్రతుకుతుూంటారు. కానీ ఒకపక్క ఇలా చేస్తున్నప్పటికీ మనసులో మఱోపక్క తాము చేస్తున్నది మంచిపని కాదేమోననే అపరాధ భావన కూడా ఉంటుంది. అక్రమంగా సుఖించిన ప్రతిసారీ తమ పట్ల తాము తీవ్రమైన అసహ్యభావనతో లోలోపల క్రుంగిపోతూంటారు. అలాగని ఆ పని మానుకోలేరు. ఇది భగవంతుడి చేతుల్లో దండనకి దారితీస్తుందని వారు అంతకుముందే విని ఉంటారు. ఈ అపరాధ భావననీ, క్రుంగుబాటునీ జయించి ప్రశాంతంగా ఉండాలంటే దేవుడు, ధర్మం, ధర్మశృంగారంలాంటి పరిభావనల్ని వదిలించుకోవడం తప్ప వారికి గత్యంతరం కనిపించదు. ఇలా ఈ అధర్మశృంగార మార్గంలో నాస్తికులైనవాళ్ళు కోట్లాదిమంది.

ముందు మనుషులు గ్రహించాల్సింది ఇది. భగవంతుడు మనుషుల నుంచి అన్నివిషయాల్లోనూ సౌష్ఠవాన్ని (perfection) ఆశించడం లేదనేది. మనుషుల్లో ఏ కొంచెం సద్గుణాలున్నా ఆయనకి చాలు. అందుకే భగవద్గీతలో కూడా "స్వల్పమప్యస్య

ధర్మస్య త్రాయతే మహతో భయాత్" (ఈ ధర్మం అనేది ఏ కొంచెం ఆచరించినా సరే, గొప్ప భయం నుంచి కాపాడుతుంది. కాపాడతాను) అని భగవంతుడు స్వయంగా చెప్పాడు. ఒక తల్లికి తన బిడ్డ తన బిడ్డగా మిగిలిపోయి తన దగ్గఱుంటే చాలు. జీవితంలో వాడు ఇంకేమి అయినా కాకపోయినా ఆమె సర్దుకుపోతుంది. దేవుడైనా అంతే ! దొంగతనానికి వెళ్ళేవాడు కూడా వెళ్ళబోయేముందు "స్వామీ ! ఈరోజు మంచి బేరం తగిలేలా అనుగ్రహించు" అని ప్రార్థిస్తే ఆయన సంతోషిస్తాడే తప్ప అసహ్యిం చుకోడు. అప్పుడాయన సమాజానికి నష్టం లేని దొంగతనాల్ని వాడిచేత చేయిస్తాడు. ఆ తరువాత సమయం చూసుకొని వాణ్ణి మార్చేస్తాడు. అందుకే రుద్రంలో శివుణ్ణి "చోరాణాం పతయే నమః" (దొంగల దేవుడికి వందనము) అని నమస్కరించారు.

ప్రార్థనల ద్వారా మనం ఆయన అధీనంలోకి వెళ్ళాక మన చిటికెనవేలు ఆయన పట్టుకుంటాడు. మనది తప్పులు చేయకుండా ఉండలేని స్వభావమైతే ఆ తప్పుల ద్వారా మనకి గానీ, ఇతరులకు గానీ నష్టం జఱక్కుండా జాగ్రత్తలు తీసుకొని ఆయన మనల్ని ఉద్ధరిస్తాడు. ఎన్ని తప్పులు చేస్తున్నప్పటికీ దైవనామాన్ని వదలకుండా పట్టుకుంటే అదే ఏదో ఒకరోజు, ఏదో ఒక జన్మలో మనల్ని ఉద్ధరిస్తుంది. అన్నివిషయాల్లోనూ పరమ పరిశుద్ధంగా ఉండడం దైవనామస్మరణకి పూర్వార్హత కాదు. పరమపవిత్రులకీ, జీవన్ముక్తులకీ దేవుడితో అవసరమే లేదు. నారద మహర్షికి ఇతరుల మధ్య తగాదాలు పెట్టే అలవాటు. అది మాన్పించడం శ్రీహరిక్కూడా చేతకాలేదు. అందుచేత ఆ తగాదాల మూలాన అంతిమంగా లోకానికి మేలే చేకూడే విధంగా ఆయన జాగ్రత్త పడుతూ వచ్చాడు. అయితే ఒక్కసారి కూడా, "ఏమిట్రా ఇలా చేస్తున్నావ్ ?" అని తన భక్తుణ్ణి పల్లెత్తి మాటనలేదు. కనుక అధర్మశృంగారపరులు దేవుడికి దూరం కారు. దగ్గఱివాళ్ళే. ఎందుకంటే ఆయనే స్వయంగా గొప్ప శృంగారమూర్తి. ఎంతో కొంత దాని ఫలితం దానికుంటుంది గానీ దాని గుఱించి ఇప్పుడాలోచించి బుఱ్ఱపాడుచేసుకొని దేవుణ్ణి మొదలే వదిలిపెట్టడం అవివేకం. కనుక అధర్మశృంగారాన్ని మానుకోలేకపోతే దాన్తోపాటు మఱోపక్క అనునిత్య దైవోపాసన కూడా చేయడం మంచిది.

నాస్తికత్వానికి గల మఱో పార్శ్వం - దైవోపదేశం/ గురూపదేశం గానీ, దైవాదేశం/ గుర్వాదేశం గానీ లేకుండానే విపరీతంగా పుస్తకాలు చదవడం. ముఖ్యంగా మతవిషయంలో ఎవరు పడితే వారు వ్రాసిన పుస్తకాలు చదవడం పనికిరాదు. శాస్త్రాలు ఎవరికి వారు చదివితే అర్థమయ్యేవి కావు. ఈ రోజుల్లో ముద్రణయంత్రాల పుణ్యమా అని పుస్తకాలు ఎక్కడ పడితే అక్కడ దొఱుకు తున్నాయి. డబ్బులు పారేస్తే కొనుక్కోవచ్చు. అయితే భగవద్దర్శనం పొందనివాళ్ళు లేదా భగవదాదేశం లేనివాళ్ళు, గురుసేవ చెయ్యనివాళ్ళు, ఆత్మజ్ఞానం లేనివాళ్ళు, కించిత్తపోబలం కూడా లేనివాళ్ళు - ఇలాంటివాళ్ళు దేవుడి మీదా, మతం మీదా రాసే పుస్తకాలూ, వ్యాసాలూ చదవడం, మీదుమిక్కిలి వాటిని నమ్మడం మంచిది కాదు. మతగ్రంథాలు తపశ్శాలురైన ప్రాచీన మహనీయుల చేత రచింపబడ్డాయి. వారు దైవభక్తులు, గురుసేవా పరాయణులు, భగవత్సాక్షాత్కారమూ భగవదాదేశమూ కలిగినవారు, బ్రహ్మచర్య వ్రతదీక్షాపరులు, ఆత్మనిగ్రహవంతులు, లోక కల్యాణకాములు. అలాంటివారు వ్రాసినవాటిని మన లాంటివారు స్వతంత్రించి చదివితే మన మతధర్మ పరిజ్ఞానం అల్పాత్యల్పం కాబట్టి అంతరార్థాల సంగతలా ఉంచి, అన్నీ అపార్థాలే స్ఫురించి ఛప్పన్న గుంటల్లో, గోతుల్లో లేవలేకుండా పడిపోతాం. వట్టి భాష తెలిసినంత మాత్రాన ఏమీ లాభం లేదు. అంబేద్కరు సంస్కృతం నేర్చుకొని హిందూ మతగ్రంథాల్ని స్వయంగా చదివి ఆ తరువాత వాటిని ఏకిపారేస్తూ లావుపాటి

సాహిత్యం సృష్టించాడు.

"విద్వానేవ విజానాతి విద్వజ్జన పరిశ్రమమ్" (ఒక పండితుడి శ్రమని ఇంకో పండితుడే గ్రహించగలడు) అనే ఆర్యోక్తి చెప్పిన ఆ ప్రాచీన మహనీయుల యథార్థభావం అవగతం కావాలంటే మళ్ళీ అంతటి సమకాలిక మహనీయుణ్ణే వెతికి పట్టుకొని పాదనమస్కారం చేసుకొని దయతో ఆ గ్రంథాన్ని వివరించవలసిందిగా ప్రార్థించాలి. ఈ రోజుల్లో అలా చెయ్యక పోవడం వల్ల అశిక్షితులైన వారు హిందూ మతగ్రంథాల్లో రామాయణం నుంచి మనుధర్మశాస్త్రం దాకా దేన్నీ వదలకుండా తమ స్వీయ అవగాహనా కోణం నుంచి బుఱద జల్లడమూ, లోతెఱుగని పామరజనం దాన్ని సుగంధద్రవ్యంగా భావించడమూ జఱుగుతున్నది.

నాస్తికత్వానికి ఇంకో ముఖ్యమైన కారణం కూడా ఉన్నది.

పూజలూ, వ్రతాలూ చేసేవారు ఆ పూజాసమయంలో భగవంతుడి మీద మనసుని కేంద్రీకరించక పోవడం వల్ల ఆ సమయంలో వారు దేన్ని స్మరిస్తారో వారికి అదే ప్రాప్తిస్తుంది. వారు ఆ సమయంలో దేన్ని స్మరిస్తున్నారో ఆ సర్వాంతర్యామికి తెలుసు. అయితే పూజ ఎలా చేసినా చేసినందుకు తగు ఫలితమివ్వక తప్పదు. “యే యథా మాం ప్రపద్యన్తే తాంస్తథైవ భజామ్యహమ్”అందువల్ల ఆ పూజకులు మఱుజన్మలో ఆ పుణ్యఫలాన్ని అనేక రూపాల్లో అనుభవిస్తారు. కానీ దైవభక్తి మాత్రం ఉండదు. “మాకు దైవభక్తి లేదు, మేం పూజలు చెయ్యం, కానీ మాకిప్పుడొచ్చిన నష్టమేంటి ?” అని వాదిస్తారు కూడా. ఈ వాదన ముదిఱి నాస్తికత్వంలోకి దిగే సంభావ్యత హెచ్చు. కనుక ఫోన్ చేసేటప్పుడు ఎలాగైతే కరెక్ట్ నంబర్ డయల్ చేస్తామో, అలాగే పూజ చేసేటప్పుడు కరెక్టుగా దేవుడి నెంబర్ డయల్ చేసేటట్లు చూసుకోవాలి.

--తాడేపల్లి లలితాబాలసుబ్రహ్మణ్యం

బుధవారం 9 డిసెంబర్ 2009